# పడకల్ గ్రామ సర్పంచ్ గా డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ మల్లురవి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో సర్పంచ్ గా డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేయడం జరిగింది.వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికై పాటుపడతానని గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు, సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులకు ఎంపీ మల్లురవి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు, ముఖ్యంగా గ్రామంలో మురికి కాలువలు, పారిశుద్ధ్య వ్యవస్థ వీధి దీపాలు లేక గ్రామ కార్యదర్శి పాలనలో నిధులు లేక అనేక ఇబ్బందులకు గురయ్యారు, ప్రస్తుతం సర్పంచ్ పాలనలో గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.అనంతరం డోకూరి రాంరెడ్డి జ్ఞాపకార్థంతో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్లు చర్ల వెంకట్రామిరెడ్డి, అంజయ్య గుప్తా,మాజీ ఉప సర్పంచ్, అజీజ్,యువజన కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్,శివ,తది తరులు పాల్గొన్నారు.

## రేవల్లి సర్పంచ్ బంగారిని సన్మానించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఊర్కొండ మండలంలోని రేవల్లి గ్రామ సర్పంచ్ రొడ్డ బంగారు కి, ఉప సర్పంచ్ ఆయూబ్ పాష కి వార్డు సభ్యులు కు కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిసెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి వారి గ్రామానికి చేరుకొని ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం వారికి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉన్నారు.

## సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయాలి

సర్పంచులను సన్మానించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం నారాయణపూర్ గ్రామ నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా బాణావత్ బద్రి తారసింగ్ ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమంలో వెల్దండమాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి బీ ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నాగులు నాయక్,నారాయణపూర్ గ్రామ మాజీ సర్పంచ్ అంజి నాయక్, తలకొండపల్లి బీ ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,పెద్దాపూర్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్రుల స్వరం కాంగ్రెస్ వైపే



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:**శ్రీరంగాపురం మండలం జానంపేట గ్రామ సర్పంచ్ రాములు, ఉపసర్పంచ్ నాగరాజుతో పాటు వార్డు సభ్యులు హనుమంతు, ఇమ్రాన్, మొగులయ్య, రాజు, ఎల్లయ్య, సావిత్రి సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వనపర్తి నంది హిల్స్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వారికి పార్టీ కండువాలు, శాలువాలతో సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదల కోసం అమలవుతున్న పథకాలు ఆకర్షిస్తున్నాయని, గ్రామాభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్‌లో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని పడకల్ సర్పంచ్ గా ఎన్నికైన డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి ని, లింగరావుపల్లి సర్పంచ్ గా ఎన్నికైన కాసు శ్రీనివాస్ రెడ్డి ని, చీపునుంతల సర్పంచ్ ఎన్నికైన గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న ని వారి వారి గ్రామాలలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్, చర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి జి శ్రీనివాస్ మూర్తి, అంబాజీ, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఏ అంజయ్య గౌడ్, రేవంత్ రెడ్డి మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు ఆసిఫ్ అలీ మండల మాజీ అధ్యక్షుడు గుజ్జుల మహేష్ పి అశోక్ బాబు, ఏ వెంకటరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ లు బి నర్సింలు, ఎం.ఏ అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మండల మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జి.జనార్ధన్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నకేశవులు, రఘుపతి నాయకులు కే .ప్రకాష్ రెడ్డి, ఆర్ శ్రీశైలం, ఆర్ సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మార్చాల సర్పంచ్ గా తలసాని కృష్ణారెడ్డి ప్రమాణ స్వీకారం

అందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ

సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు సన్మానం.



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో సర్పంచ్ గా తలసాని కృష్ణారెడ్డి ఉప సర్పంచ్ గా నిజాముద్దీన్,ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికై అందరి సహకారంతో పాటుపడతానని గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు, సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులకు అధికారులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్,నాయకులు గ్రామ ప్రజలు యువజన సంఘం నేతలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హాకీ విజేతలకు ఎమ్మెల్యే సన్మానం



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్‌లో ఈనెల 20, 21 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 19 హాకీ టోర్నమెంట్‌లో బాలికల విభాగంలో మహబూబ్‌నగర్ హాకీ జట్టు ప్రథమ స్థానం సాధించింది. ఈ సందర్భంగా సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తన నివాసంలో విజేత వనపర్తి క్రీడాకారులను శాలువాలతో సన్మానించి అభినందించారు. జాతీయ స్థాయిలోనూ సత్తా చాటాలని విద్యార్థులకు సూచించారు. జాతీయ స్థాయికి ఎంపికైన సుమధుర, యామిని, శ్రీజ, భూమికలను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు కుమార్, మన్యం యాదవ్, అనిల్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ బి.కృష్ణ పాల్గొన్నారు.

## వెల్దండ సర్పంచ్ గా మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్ ప్రమాణ స్వీకారం

ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ మల్లురవి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను సన్మానం

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ సర్పంచ్ గా మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేయడం జరిగింది.వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజా సమస్యలపై నిరంతరం ప్రయత్నించాలని వారు అన్నారు.సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికై పాటుపడతానని గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు, సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులకు ఎంపీ మల్లురవి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ డైరెక్టర్లు గ్రామ ప్రజలు యువకులు తది తరులు పాల్గొన్నారు.




## చిపునుంతల సర్పంచ్ గా గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న ప్రమాణ స్వీకారం

అందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ

సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు సన్మానం.



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం చిపునుంతల గ్రామంలో సర్పంచ్ గా గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికై అందరి సహకారంతో పాటుపడతానని గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు, సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులకు అధికారులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్, తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తర్నికల్ సర్పంచ్ గా వరలక్ష్మీ పవన్ కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకారం.



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో సర్పంచ్ గా చెన్ రెడ్డి వరలక్ష్మి పవన్ కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. వరలక్ష్మి పవన్ కుమార్ రెడ్డి గతంలో ఎంపిటిసిగా పని చేశారు. వరలక్ష్మి భర్త చెన్ రెడ్డి పవన్ కుమార్ రెడ్డి గతంలో సర్పంచ్,ఎంపిటిసి, సింగిల్ విండో డైరెక్టర్ గా గెలుపొందారు, గ్రామ అభివృద్ధికై పాటుపడతానని గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు, సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులకు అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు, ముఖ్యంగా తర్నికల్ గ్రామంలో మురికి కాలువలు, పారిశుద్ధ్య వ్యవస్థ అస్థవ్యస్థంగా ఉంది, వీధి దీపాలు లేక గ్రామ కార్యదర్శి పాలనలో నిధులు లేక అనేక ఇబ్బందులకు గురయ్యారు, ప్రస్తుతం సర్పంచ్ పాలనలో గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## విజ్ఞానం, సాంకేతికత ఆర్థిక అభివృద్ధికి గణితం కీలకం: గంగవరం రామకృష్ణారెడ్డి

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని తపస్వి స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సామాజిక విశ్లేషకులు గంగవరం రామకృష్ణారెడ్డి విద్యార్థులకు సందేశం ఇచ్చారు. భారత గణిత శాస్త్ర మహానుభావుడు శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని ప్రతి ఏటా డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. గణితం మన దైనందిన జీవితంతో పాటు విజ్ఞానం, సాంకేతికత, ఆర్థిక అభివృద్ధికి పునాదిగా నిలుస్తోందన్నారు. విద్యార్థులు గణితాన్ని భయపడకుండా ఆసక్తితో నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్ రెడ్డి, స్వప్న, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## ప్రజల ఆర్జీలను ఆలస్యం చేయవద్దు

ప్రజావాణి ఫిర్యాదులపై కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశం

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 20 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



